హోటల్స్, రెస్టారెంట్స్‌లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో పలు హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపుల్లో శుక్రవారం మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ తనిఖీదారు, ముత్యాల సత్తిరాజు, శానిటరీ సెక్రటరీలు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా హోటళ్లు, రెస్టారెంట్లల్లో వంటశాలలను పరిశీలించి శుభ్రత పాటించాలని, నిల్వ పదార్థాలు తయారు చేయొద్దన్నారు. అనంతరం పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహి ంచారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారిని హెచ్చరించారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఎక్కడైనా ప్లాస్టిక్ కవర్లు ఉంటే వారికి జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో శానిటరీ సూపర్ వైజర్లు చంద్రు రామకృష్ణ, పాలపర్తి ప్రసాద్, సందక మహేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

అభివృద్ధి పనులపై సమీక్ష

- పాల్గొన్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో వివిధ మౌలిక వసతులు, సంపూర్ణ పోషణ తదితర అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన మండలాలు వారీగా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత, పిల్లల రక్షణ అభివృద్ధి కోసం తాగునీరు, మరుగుదొడ్లు, కిచెన్ గార్డెన్స్ వంటి మెరుగైన వసతులను కల్పించాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుల అభివృద్ధికి లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో మెరుగైన వసతులు కల్పనకై సమిష్టిగా పాటుపడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 340 అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ పెంపకానికి అనువుగా ఉన్న వాటిలో ఏడాది పొడవునా సీజన్ల వారీగా కిచెన్ గార్డెన్ పెంచేందుకు విత్తనాలు, జీవన ఎరువులు, ఎక్విప్మెంట్ పరికరాలను జిల్లా ఉద్యాన శాఖ ద్వారా సమకూరుస్తుందన్నారు. ఈ లోపుగా ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు కిచెన్ గార్డెన్ పెంపకానికి అనువుగా ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గుర్తించిన 101 మరుగుదొడ్ల మరమ్మతులను నవంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా నూతనంగా ప్రతిపాదించిన 89 మరుగుదొడ్లను స్థలాలు అందుబాటులో ఉన్న చోట్ల నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. 248 అంగన్వాడీ కేంద్రాలలో తాగునీటి వసతులు కల్పించాల్సి ఉండగా వీటిలో 191 కొత్తగా తాగునీటి వసతులు, నీటి స్టోరేజ్, బోర్లు ఏర్పాటు వంటి సౌకర్యాలతో కల్పించాల్సి ఉందని స్థలాలు అందుబాటులో ఉన్న చోట వీటిని నిర్మా ణాలను పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇని ఆదేశించారు. స్థానికంగా వర్షపు నీటిని భూమిలో ఇంకింప చేయాల్సిన అవసరం స్థానికంగా ఉండదని ఆ యొక్క నిధులను ప్రత్యామ్నాయంగా అంగన్‌వాడీ కేంద్రాల ఫెన్సింగ్ ఏర్పాటుకు వినియోగించు కోవాలని ఆయన సూచించారు. అంగన్‌వాడీల సమీకత శిశు అభివృద్ధి సేవల పథకాల అమలు ప్రక్రియ ద్వారా పోషకాహార లోపాలను చక్కదిద్దాలన్నారు. మహిళలు హింస వివక్ష లేని వాతా వరణంలో జీవించే విధంగా పాటుపడాలన్నారు. మహిళలు చిన్నారులు అభివద్ధికి పూర్తి అవకాశాలతో సంపూర్ణ పోషణ అందించాలన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతలను ప్రోత్సహిం చాలన్నారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఇతర చర్యల గురించి అవగాహన పెంపొందించాలన్నారు. ఆడపిల్లల మనుగడ, రక్షణ సాధికారత నిర్ధారించడానికి సమన్వయంతో ప్రయత్నాలు చేయాల్సిన అవసరంఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి బాలికను రక్షించు చదివించు అనే పథ కాన్ని తెచ్చిందన్నారు. అన్ని రంగాలలోను మహిళలు ముందంజలో ఉండేలా ప్రోత్సహిస్తే పురుషులతో సమానంగా అభివృద్ధి పథం వైపు పయనిం చగలరన్నారు. మహిళల స్వయం ఉపాధిని బలోపేతం చేసే దిశగా ముద్ర రుణాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ఎం.ఝాన్సీ రాణి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివశంకర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ ఎన్‌వి.కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, సిడిపిఒలు పాల్గొన్నారు.

అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

జాతీయ రహదారి, కోటిపల్లి రైల్వే లైన్ పై

జాతీయ రహదారి 216, కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటు మూలంగా ఉత్పన్నమైన క్లెయిమ్స్ అభ్యంతరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా పరిష్కరించు కుంటూ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు జాతీయ రహదారులు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి జాతీయ రహదారి రైల్వేలైన్ అలైన్మెంట్ సమస్యలపై సంప్రదింపులు, భూసేకరణ స్థితిగతులు, సర్వే నివేదికలు, మ్యాపులు అలైన్మెంట్ అభ్యంతరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు రోడ్డు మార్గాలు ఆలైన్మెంట్లో భూములు గృహాలు కోల్పోయిన నిర్వాసితులు అభ్యం తరాలను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తూ పురోగతి సాధించాలని సూచించారు అభ్యంతరాలు పరిష్కారానికి గడువులు విధిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. సర్వే నెంబర్లు వారిగా రిజిస్ట్రేషన్ విలువలను గణించాలని, అలైన్మెంట్లో ఉన్న నిర్మాణాల విలువ లను రహదారులు భవనాలశాఖ ఇంజినీర్లతో గణించాలని ఉద్యాన చెట్లను ఉద్యాన శాఖ అధికారుల ద్వారా విలు వలు గణించి నష్టపరిహారాలను చెల్లించాలని ఆదేశించారు. శివకోడు వద్ద లాకులు దెబ్బతినకుండా అలైన్మెంట్ ను మార్పులు చేయాలని సూచించారు అదేవిధంగా గెద్దాడ వద్ద బరియల్ గ్రౌండ్‌కు ప్రహరి, అప్రోచ్ రోడ్డుకు అంచనాలు రూపొం దించాలన్నారు.కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒలు కె.మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ భానో, జాతీయ రహదారులు పీడీ సాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

దీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ టీచర్ల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ఎంఎల్‌సి ఐవి సందర్శించి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు వర్తించక పోవడం దారుణం అన్నారు. మున్సిపల్ హైస్కూల్స్‌లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరని అవేదన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి తగినంత మందికి స్కూల్ అసిస్టెంట్‌లను కేటాయించలేదని, ప్రమోషన్లు, బదిలీలు రెగ్యులర్‌గా జరగకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వీటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా పరిషత్, ప్రభుత్వ టీచర్లకు మంజూరు చేసినట్లు మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంఇఒ పోస్టులను మంజూరు చేయాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీల్లో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా శిబిరాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎడి.సురేష్ కుమార్ సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు టి.విజయకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సురేంద్ర కుమార్, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ రాయుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు టి.దుర్గాప్రసాద్, పి.మురుగేశ్వర రావు, బి.చంద్రకళ, కె.శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ కెజికె.రెడ్డి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు జనిపల్లి సత్యనారాయణ లతో పాటు రామచంద్రపురం, మండపేట, అమలాపురం మున్సిపల్ టీచర్ల నాయకులు మరియు మున్సిపల్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో జరిగిన మున్సిపల్ టీచర్ల ధర్నాలో పాల్గొన్న ఎంఎల్‌సి ఐవి

చొప్పెల్లలో 'ఉపాధి' గ్రామసభ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో చొప్పెల్ల గ్రామపంచాయతీ వద్ద ఉపాధి హామీ గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2025-2026 ఆర్థిక ఏడాదికి 60 పనులుకు ఆమోదంతో పాటుగా చేయవలసి పనులపై గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన ఈ గ్రామసభ నిర్వహించి, తీర్మానం చేశారు. ఇందులో ముఖ్యంగా గ్రామానికి సంబంధించిన ఐదు చెరువులు అభివృద్ధి పనులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బి.లావణ్య, టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాల స్వామి, చొప్పెల్ల పిహెచ్‌సి మాజీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, కార్యదర్శి యం.విజయం రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకర సత్యనారాయణ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పనుల వివరాలు తెలుపుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: డిఇఒ

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డిఇఒ ఎం.కమల కుమారి అన్నారు. ఆఫీసర్ క్లబ్ జిఎంసి బాలయోగి స్టేడియం అమలాపురం నందు అండర్-14, అండర్ -17 బాలురు, బాలికలకు క్రీడా పోటీల ఎంపికకు సంబంధించి ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దొడ్డివారి అగ్రహారం ఆఫీసర్స్ క్లబ్ నందు డిఇఒ అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్ల రమణబాబు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సాత్విక్ సాయిరాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడి శరత్ బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ , ఆఫీసర్ క్లబ్ సెక్రటరీ రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, డి వై ఈ ఓ జి. సూర్యప్రకాశం, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ అడబాల విజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డిఇఒ ఎం.కమలకుమారి, అధికారులు, ప్రముఖులు

సమన్వయంతోనే మండలాభివృద్ధి

ప్రజాశక్తి - రామచంద్రపురం

అధికారులు, ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి అన్నారు. కె.గంగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కె..గంగవరం మండలంలోని పామర్రు గ్రామంలో నిర్మించిన పిహెచ్‌సి నూతన భవనానికి నేటికీ విద్యుత్ సౌకర్యం లేదని సభ్యులు మండల సమావేశంలో చర్చించారు. ఎంపిటిసి సభ్యుడు కొప్పిశెట్టి లక్ష్మణ్ పామర్రు ఆరోగ్య కేంద్రం విద్యుత్ సౌకర్యం లేకుండా ఏడాదిగా ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యుత్ శాఖ దీనికి అవసరమైన ట్రాన్స్ఫార్మర్ సౌకర్యం కల్పించాలని, కనెక్షన్ ఇవ్వాలని వివరించారు. దీనిపై ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్ సమాధానం ఇస్తూ ట్రాన్స్‌కో దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ఎఒ బలుసు రవి మాట్లాడుతూ ప్రస్తుతం తొలకరి ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. దీనిపై గ్రామాల్లో రైతులుకి అవగాహన కల్పించాలన్నారు. క్వింటాలకు రూ 2,330 మద్దతు ధర ప్రకటించిందని, దీనికి అదనంగా హమాలీ చార్జీలు రూ.17, ట్రాన్స్పోర్ట్ కింద రూ.30 నుంచి రు.40 వరకు రైతులకు చెల్లిస్తారని ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. పంచాయతీరాజ్ యేసురత్నం మాట్లాడుతూ మండలంలో 24 సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని, వీటికి రూ.115 లక్షలు మంజూరు చేయని వీటిని ఉపాధి హామీ చట్టం నిధులతో నిర్మిస్తారని వివరించారు. ఎన్ఆర్ఇజిఎస్‌లో 59 గోకులం షెడ్ లో నిర్మిస్తారని తెలిపారు. ఎంఇఒఎ.నాగరాజు , వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల అభివృద్ధిపై ప్రసంగించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మృత్యుంజయరావు, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు, జెడ్‌పిటిసి సభ్యులు ఓబులనేని వరలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, ఇఒపిఆర్‌డి గౌరీ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు, ఎంపిటిసి, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - అయినవిల్లి

గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలో 10 గ్రామాల్లో సుమారు రూ.1కోటి 46లక్షలతో చేపట్టబోయే రహదారుల నిర్మాణానికి ఎంఎల్‌ఎ శుక్రవారం భూమి పూజ చేశారు వెలువలపల్లి గ్రామంలో స్థానిక సమస్యలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కుడిపూడి దుర్గారావు, టిడిపి నాయకుడు మద్దాల సుబ్బారావు, మాజీ ఎంపిపి సలాది పుల్లయ్య నాయుడు, కల్లేపల్లి సుబ్బరాజు, బడుగు భాస్కర్ జోగేష్, నేదునూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణను సత్కరిస్తున్న కూటమి నాయకులు

చెముడులంకలో అన్నదానం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంకలో శ్రీదేవి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. ఆలమూరు మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యమ్రాన్ని ప్రారంభించారు. సుమారు 10 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిరెడ్డి సత్యానందం, గుండుమల్ల రాంబాబు, సిరంగుల సతీష్, లంకలపల్లి ఆంజనేయులు, తుమ్మ శ్రీనివాసరావు, రాయుడు వెంకటేష్, నాగిరెడ్డి శ్రీను, తమ్మన గణేష్, తమ్మన బసవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న వెంకటరత్నం తదితరులు

ఘనంగా మాజీ ఎంపీ అనురాధ పుట్టినరోజు

ప్రజాశక్తి - అల్లవరం

మొగళ్ళమూరు గ్రామంలో అమలాపురం మాజీ ఎంపీ చింత అనురాధ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు అనురాధకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, వైసిపి మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకట్రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ అనురాధకు అభినందనలు తెలుపుతున్న ఎంఎల్‌సి ఇజ్రాయిల్

రాజోలు ఎంపిడిఒగా రాంబాబు

ప్రజాశక్తి- రాజోలు

మండల నూతన ఎంపిడిఒగా డి.రాం బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల బదిలీల్లో భాగంగా రాజోలు ఎంపిడిఒగా పనిచేస్తున్న ఎం.బాలాజీ మలికిపురం మండలం బదిలీ కాగా రాజమహేం ద్రవరంలో ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు రాజోలు ఎంపిడిఒగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో రాజోలు మండల ప్రజలకు శక్తి వంచన లేకుండా తన సేవలు అందజేస్తానని తెలిపారు. ఎంపిడిఒకు సూపరింటెండెంట్ సత్యనారాయాణ, సీనియర్ అసిస్టెంట్ కార్యలయ సిబ్బందితో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

డి.రాంబాబు

నిత్యాన్నదానానికి రూ.రెండు లక్షల విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానానికి దాతలు శుక్రవారం విరాళం అందజేశారు. శుక్రవారం కాకినాడకు చెందిన కల్లం పరశురామ్ కుటుంబ సభ్యులతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించికుని ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులు స్వర్గీయ నల్లం బాలకృష్ణరావు, నల్లం లక్ష్మి నరసమ్మ పేరుమీద విఘ్నేశ్వర స్వామి నిత్య అన్నదాన నిధికి రూ.2,02,232 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. దాతలకు స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.



దాతలకు విఘ్నేశ్వరుని చిత్రపటం అందిస్తున్న ఇఒ సతీష్ రాజు

సాగుపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఆలమూరు

విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు (విఎఎ) అందరూ తప్పకుండా పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు అన్నారు. జొన్నాడ రైతు సేవా కేంద్రంలో ఆలమూరు సబ్ డివిజన్ లెవెల్లో గ్రామ వ్యవసాయ సహాయకులకు జిల్లా రిసోర్స్ సెంటర్ చే శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన వరిలో వచ్చు తెగుళ్ళు, వివిధ పురుగులు పెరుగుదల గురించి, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను వివరించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు, విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ సైంటిస్ట్ నంద కిషోర్, ఆత్మ పీడీ, డిఆర్సి ఏవో మనోహర్, ఆలమూరు ఇంచార్జ్ ఎడిఎ కెవిఎన్.రమేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎస్.లక్ష్మీ లావణ్య, కపిలేశ్వరపురం, మండపేట, రాయవరం ఎఒలు, ఆలమూరు సబ్‌డివిజన్ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

శేఖర్‌కు పిల్లి సూర్యప్రకాష్ పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన పట్నాల ఇటీవల శేఖర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆయనను వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని తిరిగి పార్టీకి సేవలు అందించాలని అభిలాషించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కోటిపల్లి అబ్బు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో శేఖర్‌ను పరామర్శిస్తున్న పిల్లి సూర్యప్రకాష్

వైసిపి కార్యకర్తకు..

పట్టణంలో 18వ వార్డు ముచ్చుమిల్లి వైసిపి నాయకులు వడ్డీ రామకృష్ణ అనారోగ్యం కారణంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయననుపిల్లి సూర్య ప్రకాష్ పరామర్శించారు. ఆయన వెంట వైసిపినాయకులు కొయ్య బంగారు బాబు, గీసాల గోపి , ఆనాల రాంబాబు, వార శ్రీనివాస్, వాడపర్తి పండు తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'





సత్యశ్రీ మీనన్‌ను అభినందిస్తున్న విద్యాకమిటీ ఛైర్మన్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

విద్యార్థినికి పలువురి అభినందన

ప్రజాశక్తి - ఐ.పోలవరం

డిజిటల్ క్వెస్ట్ (సాంకేతిక సాధన) కాంపిటేషన్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఐ.పోలవరం మండల జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినిని శుక్రవారం పలువురు అభినందించారు. జిల్లా స్థాయిలో పిఎమ్‌శ్రీ 22 హైస్కూల్స్ నందు మండల స్థాయిలో ఎంపిక చేసిన విద్యార్థులకు అమలాపురం బాలికోన్నత పాఠశాల్లో గరల్స్ హైస్కూల్ హెచ్‌ఎం.విజయ కుమారి, డిఇఒ కమల కమారి ఆధ్వర్యంలో డివైఇఒ జి.సూర్యప్రకాశరావు, ఎఎల్‌యస్ఒ మధుసూధన్, సిఎమ్ఒ సుబ్రహ్మణ్యం, ఎఎమ్ఒ రాంబాబు సమక్షంలో పోటీలను నిర్వహించారు. డిజిటల్ క్వెస్ట్ (సాంకేతిక సాధన) కాంపిటేషన్ లో ఐ.పోలవరం మండలం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో చదువు తున్న నక్కా సత్య శ్రీ మీనన్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడమైనదని హైస్కూల్ హెచ్.ఎం వీధి సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ బోలిశెట్టి వీర్రాజు, గైడ్ టీచర్లు ఎం.శాంతకుమార్, గంటా రమ్య తదితరులు అభినందించారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు బీరమేను సత్తెమ్మ (115) శుక్రవారం వయోభారంతో మృతి చెందింది. సత్తెమ్మకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అలాగు 25 మంది మనుమలు, మనవరాండ్రు 30 మంది మునిమనుమలు, ముని మనవరాండ్రు ఉన్నారు వీరిలో కొందరికి పెళ్లిళ్ల జరిగి వారికి కూడా పిల్లలు ఉన్నారు. వృద్ధాప్యంలోనూ ఏ విధమైన అనారోగ్య సమస్యలు లేకుండా తిరిగేదని కుటుంబీకులు గ్రామస్తులు తెలిపారు .సత్తెమ్మ మృతికి సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, మాజీ సర్పంచ్‌లు అరిగెల నానాజీ, గుత్తాల సుభాష్ చంద్రరావు గ్రామస్తులు సంతాపం తెలిపారు.

సత్తెమ్మ (ఫైల్)

సర్పంచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో పాఠశాలకు హాట్ బాక్స్ లు, కుర్చీలు అందజేస్తున్న దాతలు

పాఠశాలకు హాట్ బాక్స్‌లు, కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - అల్లవరం

గోడితిప్ప ఎంపిపియుపి పాఠశాలకు పలువురు దాతలు హాట్ బాక్స్‌లు, కుర్చీలను బహూకరించారు. గోడితిప్ప ఎంపిపియుపి పాఠశాల నందు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ కెవివిఎస్ఎన్ఆర్ఎస్.వేణుగోపాల్ అధ్యక్షతన ఎస్ఎంసి సమావేశం శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ చిట్టినీడి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లాయర్ కొల్లు త్రినాధవర్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.10వేలు విలువ చేసే రెండు హాట్ బాక్సులు బహూకరించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు బసవా శేషాంబ రూ.6వేలు విలువ చేసే కుర్చీలను అడబాల సత్యనారాయణ, వనలక్ష్మి జ్ఞాపకార్థం పాఠశాలకు బహుమతిగా అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు పాఠశాల విద్యార్థుల తరపున, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముత్యాల నరసింహారావు ,చిట్టినీడి శ్రీనివాసరావు, పాఠశాల ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ యర్రంశెట్టి దుర్గా లక్ష్మి, ఉపాధ్యాయులు మోసుగంటి శ్రీలక్ష్మి ప్రసన్న, సాల్మన్ రాజు, లోకేశ్వరరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

10వ రోజుకు ఎల్ఐసి ఏజెంట్ల ఆందోళన

ప్రజాశక్తి - రాజోలు

ఎల్ఐసి ఏజెంట్ల మనుగడ దెబ్బతినే విధంగా ఎల్ఐసి మేనేజ్మెంట్ ఇఆర్‌డిఎ తీసుకున్న నిరంకుశ విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా ఇన్స్యూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు రాజోలు ఎల్ఐసి ఏజెంట్లు చేపట్టిన ఆందోళన శుక్రవారం 10 వ రోజుకు చేరింది. రాజోలు బ్రాంచ్ ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఏజెంట్లు మాట్లాడుతూ అన్ని పాలసీలపై జిఎస్‌టి రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని పాలసీలపై బోనస్ ను పెంచాలని, పెంచిన ప్రీమియం రేట్లు తగ్గించాలని, అన్ని పాలసీలపై ఏజెంట్ల కమిషన్ పాత పద్ధతిలోనే కొనసాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ మాలే నాగబాబు, రాజోలు బ్రాంచ్ అధ్యక్షులు అడబాల శ్రీనివాసరావు, ఏజెంట్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్యాయత్నం కేసుల్లో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం, యు.కొత్తపల్లి

హత్యాయత్నం కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 16న అన్నదమ్ముల మేడిశెట్టి రామకృష్ణ, మేడిశెట్టి బాబి తగాదాకు దిగారు. తగాదాను నిలువరించేందుకు వసుపులేటి శ్రీనివాసరావు ప్రయత్నించాడు. తన అనుకు అండగా నిలిచాడనే అనుమానంతో శ్రీనివాసరావు పై మేడిశెట్టి రామకృష్ణ కత్తితో దాడికి ప్రయత్నించాడు. అతని దాడి నుంచి తప్పించుకోవడంతో అతని ద్విచక్ర వాహనంపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యాడు. ఈ సంఘటనపై బాధితుడు ఫిర్యాదుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. శుక్రవారం అతని ఇంటి వద్దే ముద్దాయి రామకృష్ణను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలో నమోదు అయిన హత్యాయత్నం కేసులో మండలంలోని మూలపేట గ్రామం ప్రకాష్ నగర్‌కు చెందిన తండ్రి కొడుకులు అవాల మణికంఠ, లోవరాజులను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. మేడిపోయిన తాతయ్యను మణికంఠ, తండ్రి లోవరాజు కత్తితో హత్యాయత్నం పాల్పడిన సంఘటనపై కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ తెలిపారు.

కెనాల్ రోడ్డులో ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - వేట్లపాలెం కెనాల్ రోడ్డులో శుక్రవారం ఒక ట్రాక్టర్ బోల్తా పడింది. తవుడు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ గుంతల్లో పడి తిరగబడింది. ఈ ప్రమాద సంఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - గోపాలపురం

అప్పుల బాధ తాళలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన గోపాలపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గోపాలపురం బీసీ కాలనీకి చెందిన షేక్ షకీర్ (29) రెండు నెలల కితం ఫైనాన్స్ ద్వారా ఒక లారీని కొనుగోలు చేశాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో గురువారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇంటి లోపల తలుపులు వేసి పడుకున్నాడు. దీంతో అతని భార్య తలుపులు కొట్టగా తలుపులు ఎంతకి తీయకపోవడంతో ఇంటి కిటికీ ద్వారా చూడగా ఉరి వేసుకున్నట్లు తెలిపారు. దీంతో చుట్టుపక్కల వారి సహాయంతో హుటాహుటిన గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య షేక్ ముబినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని రావూరుపాడు, బల్లిపాడు గ్రామాల్లో ఇద్దరు వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారని తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. రావూరుపాడు గ్రామానికి చెందిన పుప్పాల హర్ష గణపతి (32) భార్యతో గొడవపడి గురువారం బ్లేడుతో పీక కోసుకోవడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అలాగే బల్లిపాడు గ్రామానికి చెందిన కొడమంచిలి అబ్రహం (53) అప్పుల బాధతో ఈ నెల 12న మద్యంతోపాటు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరి దుర్మరణం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, ఉప్పలగుప్తం

ముమ్మిడిరం మండలంలోని ఠానేలంక గ్రామానికి చెందిన సుందరపల్లి నాగ వెంకట శేషాద్రి(50) తన ఇంట్లో ఫ్రిడ్జ్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అపస్మారక స్థితికిలోకి చేరుకున్న అతనిని ముమ్మిడివరంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అతనిని వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. శేషాద్రికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే పి.గన్నవరం మండలం మొండెపులంకకు చెందిన కొప్పాడి నాగరాజు(29) ఉప్పలగుప్తం మండలంలోని చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్పలో తన అత్తవారి ఇంటికి వచ్చాడు. అతను గురువారం ఇంటిలోని ఫ్రిడ్జ్ బాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. నాగరాజును అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. నాగరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

మల్లాడిని కలిసిన జెఇ

ప్రజాశక్తి - యానాం రూరల్

స్థానిక గోపాల్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో జెఇ ఒఎన్ఎంగా సేవలందించిన లంక నక్షత్రం యానాం విద్యుత్ శాఖకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును తన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లంక నక్షత్రం మల్లాడి కృష్ణారావును ఘనంగా సత్కరించారు.

సామర్లకోట రైల్వేస్టేషన్‌కు పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

ఇటీవల నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలకు రైల్వే శాఖ సామర్లకోట రైల్వే స్టేషన్‌కు అవార్డును అందజేసింది. ఈ మేరకు రైల్వే డిఆర్ఎం చేతుల మీదుగా విజయవాడలో ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను శుక్రవారం స్థానిక స్టేషన్‌చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి అందుకున్నారు.

20న ఉచిత మెగా మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - కరప

వేళంగిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసా నర్సింగ్ హోం ఆవరణలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు లైన్స్‌క్లబ్ ప్రతినిధి డాక్టర్ బోండా వెంకన్నరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్వహిస్తామన్నారు.

మెర్లపాలెంలో ముంపునకు గురైన వరి చేలు (ఫైల్ ఫోటో)

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- సైఫాన్ నిర్మాణానికి నిధులు మంజూరు
- భూగర్భ డ్రైయిన్ నిర్మిస్తే రైతులకు ముంపు సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ముంపు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆత్రేయపురం, లొల్ల, మెర్లపాలెం వాడపల్లి గ్రామాలలో అధికంగా వర్షాలు కురిస్తే ఆ నీరు ముందు వెళ్లే దారి లేక గత రెండు దశాబ్దాలుగా కొద్దిపాటి వర్షానికి వరి పంట ముంపునకు గురై వర్షపు నీరు ముందుకు వెళ్లే దారి లేక సుమారు 1500 ఎకరాలలో పంట ప్రతి సంవత్సరం నీటిలో నాని కుళ్లిపోయి రైతులు నష్టాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సైఫాన్ నిర్మించేందుకు 2.92 కోట్లు మంజూరు చేయించారు. దీంతో తమ పండించిన పంటలు ముంపు బారి ఉండదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లొల్ల కొత్త వంతెన నుండి ముక్తేశ్వరం కాలువలో భూగర్భ డ్రెయిన్ నిర్మించి అక్కడి నుండి ర్యాలి గ్రామంలో పలివెల వెళ్లే డ్రెయిన్‌లో ఈ సైఫాన్ కలుపుతారు దీంతో ఎంత వర్షం కురిసిన రైతులకు ఇబ్బంది ఉండదు. స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నే రైతు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోనసీమ శివారు రైతులకు సాగునీరు అందించేందుకు ముక్తేశ్వరం కాలువలనీటి ప్రవాహాన్ని పెంచితే లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం, ఆత్రేయపురం గ్రామాల్లో పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చేపట్టే సందర్భం లేకపోలేదు. ఇప్పుడు ఈ సమస్య తీరనట్టే. మెర్లపాలెం వద్ద నుంచి సైఫాన్ మెర్లపాలెం పంట పొలాల్లో నుంచి కలవరలంక మేజర్ డ్రెయిన్‌లో ఈ భూగర్భ డ్రెయిన్‌ను కలుపుతారు. అలాగే ర్యాలి దుర్గమ్మ గుడి వద్ద నుంచి అమలాపురం కాలువలోంచి ప్రధాన డ్రెయిన్‌లో రెండో సైఫాన్ నిర్మిస్తారు. దీంతో రైతుల ముంపు సమస్య పరిష్కారమవుతుంది.

ప్రశంసాపత్రం అందుకుంటున్న ముక్తేశ్వరం విద్యార్థిని సాయి ఆశ్రిత

రాష్ట్ర స్థాయి 'విద్యా వైభవ్' పోటీలకు ఆశ్రిత ఎంపిక

ప్రజాశక్తి - అయినవిల్లి

రాష్ట్ర స్థాయి విద్యా వైభవ్ పోటీలకు ముక్తేశ్వరం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైందని ఆ పాఠశాల హెచ్ఎం నిమ్మకాయల గణేశ్వరరావు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని 26 పిఎం శ్రీ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా స్థాయి విద్యా వైభవ్ పోటీలు అమలాపురం బాలికోన్నత పాఠశాలలో జరిగాయి. మండల పోటల్లో ముక్తేశ్వరం ఉన్నత పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న మానేపల్లి సాయి ఆశ్రిత ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం గణేశ్వర రావు తెలియజేశారు. ఆమెకు డిఇఒ ఎం.కమల కుమారి చేతులమీదుగా ప్రశంసా పత్రం, మెడల్ అందజేశారు. విద్యార్థినిని స్థానిక సర్పంచ్ కుడిపూడి శాంతా వతి, ఎంపిటిసి సభ్యులు యడ్ల కిరణ్ బాబు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ యడ్ల లక్ష్మీ దుర్గ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి గ్రామ సభలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో గ్రామ రెవెన్యూ సభలు 19 నుంచి నవంబర్ 5వ తేదీ వరకూ ఆయా పంచాయతీల వద్ద నిర్వహిస్తారని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు శుక్రవారం తెలిపారు. ఈనెల 19న కలవచర్ల, 21న గుమ్మిలేరు, 22న మడికి, 23న మోదుకూరు, 24న నవాబుపేట, 25న పెద్దపల్ల, 26న పెనికేరు, 28న పినపల్ల, 29న బడుగువానిలంక, 30న ఆలమూరు, నవంబర్1న చింతలూరు, 2న చొప్పెల్ల, 4న నర్సిపూడి, 5న సందిపూడిలలో ఆయా తేదీలలో ఉదయం 10 నుంచి 1 గంట వరకు ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందన్నారు. రైతులు తమ భూ సమస్యలను 15 రోజుల లోపల పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

22 నుంచి మొబైల్ ఆధార్ శిబిరాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడి కుదురు మండల పరిధిలో ఈనెల 22 నుంచి మొబైల్ ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేశామని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు 22నపాశర్లపూడి, 23న గెద్దాడ, 24న పెదపట్నంలంక-1, ఆదుర్రు, 25న మామిడికుదురు-1, బి.దొడ్డవరం, 26న పెదపట్నం, ఈదరాడ గ్రామాలలో మొబైల్ ఆధార్ శిబిరాలు నిర్వహిస్తారన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ నాయకులను కలిసిన సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం రూరల్

పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.వైదిలింగం, ఎంఎల్ఎ వైద్యనాథన్‌లను స్థానిక కాంగ్రెస్ నాయకుడు మల్లాడి సత్తిబాబు శుక్రవారం పుదుచ్చేరిలో కలిశారు. ఈ సందర్భంగా మల్లాడి సత్తిబాబు మాట్లాడుతూ ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన పరిహారం దీపావళికి ముందుగానే చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరినట్లు తెలిపారు. పర్యటనలో మల్లాడి బీరాస్వా మి తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కాకరపర్రు గ్రామమునకు చెందిన కంకిపాటి రాజా, S/o. పౌలు అను నాకు **పాస్‌పోర్టు నెం. X0627810** పాస్‌పోర్టు కలదు. నేను మోటర్ సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం మా ఇంటి దగ్గర నుండి ది.06-04-2024వ తేదీన మెయిన్‌రోడ్డుకు వెళ్తుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబరుకు అందజేయగలరు.

అడ్రస్: **కంకిపాటి రాజా**
S/o. పౌలు, డోర్ నెం. 5-114/ఎ,
రామాలయం వీధి, కాకరపర్రు గ్రామం,
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 72079 81912
93478 49660

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

IA NO 504/2024 IN OS.NO19/2022

Naramaneni Sunil Kumar ...Petitioner/ Plaintiff

And

1. Kondepudi Ramana, W/o late Raju, Hindu, aged 54 years, R/o D No 5-69, Raghuavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural.E.G.Dt.,A.P
2. Kondepudi Prasad Kumar, S/o late Raju, Hindu, aged 36 years, R/o D No 5-69, Raghuavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural.E.G.Dt.,A.P

1,2...Respondents/ Defendants

పై నంబరు పిటీషన్‌లో **1,2,** రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా తిరస్కరించు చున్నారు. కావున ది.**22-10-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ అక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.మదన్‌మోహనరావు
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
16-10-2024 9390272171

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) పాలకొల్లు

ఓ.ఎస్.నెం. 130/2022

బిట్వీన్:
చేగొండి చింతారావు ...వాది
మరియు
లుటుకుర్తి అనంత పద్మనాగ్ ...ప్రతివాది

టు: లుటుకుర్తి అనంత పద్మనాగ్, తండ్రి: అర్జునరావు, కటారులంక (కె.ముంజవరం), పి.గన్నవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో ప్రోమిస్సరి నోటు బాకీ నిమిత్తం వాది దావా దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు జారీ చేసియున్నప్పటికీ మీరు సదరు సమన్లు తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా దాట వేయుచున్నందున సదరు దావాలో మీ హాజరు కొరకు ది.04-11-2024 సం॥రం తేదీకి వాయిదా వేసియున్నారు. గాన సదరు వాయిదా తేదీ **ది.04-11-2024 ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ సంజాయిషీ తెలియపరుచు కొనవలెను.** అట్లు హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది)

అడ్డాల తులసి వీర దాసు
జి.సత్యశ్రీ
పాలకొల్లు, 18-10-24. అడ్వకేట్స్, పాలకొల్లు.

పాఠశాల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పరిశీలిస్తున్న ఎంఇఒ ఐవి

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని డిఇఒ ఎంఇఒ ఒక్క వెంకటేశ్వరరావు (ఐవి) పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెను ప్రకారం ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలు పాటించి తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. హనుమంతరావు యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో అవస్థలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చినకోరుమిల్లిలో రహదారిపైకి చేరిన వర్షం నీరు

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసింది. భారీ వర్షానికి ఇళ్లల్లోకి, పాఠశాలల ఆవరణలు, రహదారుల పైకి వర్షం నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలకు పంట పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా రహదారులు సైతం జలమయంగా మారడంతో వాహనదారులు ప్రయాణికులు ప్రజలు, అనేక ఇబ్బందులకు గురయ్యారు.

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 147/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kotine Naresh and Others ***...Opponents***

Opp-1: Kotine Naresh, S/o. Venkata Ramana, Hindu, aged 40 yrs, Civil Contractor & Business, R/o. D.No. 14-20-59/B, Plot No. 148, Shivaji Nagar, Borabanda, Hyderabad.

Opp-2: Denduluri Suri Babu, S/o. Rama Krishna, Hindu, aged 40 yrs, Contract Business, R/o. D.no. 3-9, Patha Pattiseema, Near Panchayati , Pattiseema, W.G.Dt.,

Opp-3: Akoju Ganga Prasad, S/o. Veeracharyulu, Hindu, aged 43 yrs, Private Finance Business, R/o. D.No. 15-7-14/1, Alluri vari Street, Kovvuru. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,19,264/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 113/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kothalanka Uma Bharathi and Others ***...Opponents***

Opp-1: Kothalanka Uma Bharathi, W/o. Kumara Swamy, Hindu, aged 29 yrs, Private School Teacher, R/o. D.No. 3-47, High School Street, Mogalthuru.

Opp-2: Nagumalla Buchi Srinivas, S/o. Krishna Murthy, Hindu, aged 36 yrs, Associate of S.B.I., Mahendrawada, R/o. D.No. 1-5, Main Road, Rajupalem.

Opp-3: Mudragala Arjuna Rao, S/o. Palla Rao, Hindu, aged 36 yrs, Sub Inspector of Police, Emp. Code: 2580, Finger Prints Unit, CID, DPO, Kakinada, R/o. D.No. 2-117/3, Repuru, Kakinada.

Opp-4: Chavali Sri Venkata Naganjaneya Sravana Kumar, S/o. Malleswara Rao, Hindu, aged 38 yrs, Assistant Manager, Union Bank of India, Dwarapudi, R/o. D.No. 1-64, Chodavaram, Ramachandrapuram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.4,53,858/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 17/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Ruparam Mali and Others ***...Opponents***

Opp-1: Ruparam Mali, S/o. Mulaji Mali, Hindu, aged 43 yrs, Sethrapal Chemical Agencies, R/o. D.No. 86/2/15/21, F.No. 303, Satyarama Apartments, Pragathi Marg, J.N.Road, Rajamahendravaram.

Opp-2: Sukhi Gehlot, W/o. Rupa Ram Mali, Hindu, aged 42 yrs, Sethrapal Chemical Agencies Business, R/o. D.no. 86/2/15/21, F.No. 303, Satyarama Apartments, Pragathi Marg, J.N.Road, Rajamahendravaram.

Opp-3: Kurella Venkata Dora Babu, S/o. Venkata Subba Rao, Hindu, aged 46 yrs, Sri Sai Tripura Tyres, Business, R/o. D.no. 1-59, Main Road, Matsyapuri palem, Veeravasaram, W.G.Dt., ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.5,94,967/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 117/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kshtri Srinivas Singh and Others ***...Opponents***

Opp-1: Kshtri Srinivas Singh, S/o. K.Ranga Ram Singh, Hindu, aged 54 yrs, Business, Scalpur Works, Mallayapeta, Rajamahendravaram, R/o. D.No. 8-182, Industrial Colony, Mallayapeta, Rajamahendravaram.

Opp-2: P.Siva Soma Raju, S/o. P.Lakshmana Rao, Hindu, aged 34 yrs, Business, Scalpur Works, Mallayapeta, Rajamahendravaram, R/o. D.No. 1-153, Devangula Street, Katheru, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.25,226/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 52/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka.

Opp-3: Borusu Veera Venkata Subrahmanyam, S/o. Suryanarayana Murthy, Hindu, aged 40 yrs, Dhanalakshmi Nursery, R/o. D.No. 7-16, Borusu vari Street, Kadiyapulanka.

Opp-4: Rambha Mohan Murali, S/o. Srinivasa Rao, Hindu, aged 37 yrs, Karnataka Bank Ltd., Asst. Branch Manager, Scale 1, Grade:1, PF No. 6733, Employee ID: 6733, Danavaipeta, Rajamahendravaram, R/o. D.No. 86-26-10/12, V.L.Puram, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.12,47,275/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 70/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kondepati Sri Rama Murthy and Others ***...Opponents***

Opp-1: Kondepati Sri Rama Murthy, S/o. K.Bapuneedu, Hindu, aged 49 yrs, Contractor & Real Estate, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

Opp-2: Kondepati Aruna Kumari, W/o. K.Sri Rama Murthy, Hindu, aged 46 yrs, Real Estate, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

Opp-3: Chodisetti Trimurthulu, S/o. Appa Rao, Hindu, aged 59 yrs, Assistant Executive Engineer, Panchayati Raj Department, P.R.I. Sub Division, CFMS ID. No. 1464263, HRMS ID. No. 0340606, Desg: Mandal Engineering Officer, M.D.O. Office, Kovvur, R/o. D.No. 2-60-22/1, Sai Krishna Nagar, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.9,01,464/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 20/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Anaparthi Veeranna Chowdary and Others ***...Opponents***

Opp-2: Montrose Waring, S/o. R.N.Waring, Christian, aged 55 yrs, J.E.E., in Y.I. Division, Dowleswaram, R/o. D.No. E-15th Floor, Near Sai Baba Temple, Visakhapatnam.

Opp-3: Anaparthi Rama Krishna, S/o. Venkata Rao, Hindu, aged 53 ys, Junior Assistant, Water Resources Emp ID No: 14378995, GPF No: 63364/PW, R/o. D.No. 3-132, Near Railway Gate, Tadepalli, Guntur District.

Opp-5: Munukutla Siva Bhaskar, C/o. M.V.S.P.S.Ramanjaneya Sarma, Hindu, aged 47 yrs, Senior Assistant, O/o. Civil Surgeon Specialist in Community Health Center, Narasapuram, W.G.Dt.,

Opp-6: Ventrapragada Adi Narayana Murthy, S/o. Ramalingeswara Rao, Hindu, aged 49 yrs, Business Express Loans Manager, R/o. D.No. 12-22-44, G1, Jogas Enclave, Beside Andhra Bank, Aryapuram, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.10,65,692/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.2, 3, 5, 6 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 146/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Shaik Nagnoor Basha and Others ***...Opponents***

Opp-3: Challapudi Sai Babu, S/o. Krishna Murthy, Hindu, aged 36 yrs, Luskar, Water and Resource Department, Emp. ID No: 13478548, Vasista Sub Division, Irrigation Dept., GPF No: 122209867, Razole, R/o. D.No. 2-84, Chinta vari peta, Udumudi, E.G.Dt.,

Opp-4: Busi Veera Venkata Satya Reddy, S/o. Arjuna Rao, Hindu, aged 47 yrs, Record Assistant, Municipal School, Emp. ID No: 14378019, Dept: School Education Department, GPF No: 102009192, R/o. D.No. 20-1028, BSR Colony, Gowleswaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.7,51,679/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 74/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kondepati Aruna Kumari and Others ***...Opponents***

Opp-1: Kondepati Aruna Kumari, W/o. K.Sri Rama Murthy, Hindu, aged 46 yrs, Mithra Construction Works, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

Opp-2: Kondepati Sri Rama Murthy, S/o. K.Bapineedu, Hindu, aged 48 yrs, Mithra Construction Works, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

Opp-3: Chodisetti Trimurthulu, S/o. Appa Rao, Hindu, aged 59 yrs, Assistant Executive Engineer, Govt. of Panchayati, CFMS ID No: 14064263, HRMS ID No. 0340606, PRI Sub Division, Kovvur, W.G.Dt.,

Opp-4: Kondepati Venkata Subramanyeswara Rao, C/o. Bapineedu, Vizag Speciality Hospital, General Manager Nursing Superintendent, Location: Ariilova, Vizag, Dept: Operations, Emp Code: 600278, R/o. D.No. 33-14-309, Main Road, Allipuram, Opp. Ramalayam, Visakhapatnam. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.6,80,951/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 118/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Abbireddy Naga Lakshmi and Others ***...Opponents***

Opp-1: Abbireddy Naga Lakshmi, W/o. Mani Raghav, Hindu, aged 33 yrs, House wife, R/o. D.No. 24-4-2/2, Weavers Colony, Rajamahendravaram.

Opp-2: Abbireddy Mani Raghav, S/o. Venkateswara Rao, Hindu, aged 44 yrs, Building and Constructions, R/o. D.No. 23-15-4/5, Subhash Nagar, Rajamahendravaram.

Opp-3: Alugolu Vasu, S/o. Suryanarayana, Hindu, aged 35 yrs, Office Subordinate, Emp ID No. 0427246, Water Resource Department, Dowlaiswaram, R/o. D.No. 37-133-1, Innispeta, Rajamahendravaram.

Opp-4: Bula Rajesh, S/o. Subba Rao, Hindu, aged 34 yrs, Hostel Welfare Officer, Comati Assistant Hostel Welfare Department, S.W.Integrated Boys Hostel, Emp. ID No: 0354295, Dowlaiswaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,76,021/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 22/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Karuturi Sailaja and Others ***...Opponents***

Opp-1: Karuturi Sailaja, W/o. Veera Venkata Srinivasa Rao, Hindu, aged 49 yrs, R/o. D.no. 16-2-15, Sri Ram Nagar, Rajamahendravaram.

Opp-2: Ayyagari Sai Sankara Vikranth, S/o. Sri Rama Krishna Parama Hamsa Sarma, Hindu, aged 43 yrs, A.P.E.P.D.C.L., Emp. ID 1074050, Desg: Tester Gr-2, Location: M&P Divn-RJY, Office: SD/Ht Meters I, GPF No. UAN-100071169230, R/o. D.No. 1-926, Murali Konda, Bommuru, Rajamahendravaram Rural.

Opp-4: Komali Satyanarayana, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Contract Works, R/o. D.No. 16-2-15/1/1, Sri Ram Nagar, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,13,500/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1, 2 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 72/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Rakurthi Lokesh and Others ***...Opponents***

Opp-1: Rakurthi Lokesh, S/o. Senivas, Hindu, aged 25 yrs, Programmer Analyst, Cognizant Technology Solutions India Private Limited, Associate ID 2168719, PF No. TN/MAS/31309/ 1975899, R/o. D.No. 2-69, Akula vari Street, Ballipadu, W.G.Dt.,

Opp-2: D.Rambabu, S/o. Anjaneyulu, Hindu, aged 52 yrs, R/o. D.No. 4-65/C, Ballipadu, W.G.Dt., ***...Opponents***

పై నెంబరు డిస్‌ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.6,40,595/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA